సాక్షి
హైదరాబాద్

ఆదివారం । 4 । జూన్ । 2023

ఓయూ పరిధిలో రేపటి నుంచి పీజీ తరగతులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో సోమవారం నుంచి వివిధ పీజీ కోర్సుల తరగతులు ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవుల అనంతరం క్యాంపస్ కాలేజీలతో పాటు అనుబంధ, ప్రైవేట్ కళాశాలల్లోని ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ ఇతర పీజీ కోర్సుల 2, 4 సెమిస్టర్లకు తరగతులు ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు.

కాలేజీల లాగిన్‌లో ఇంటర్ హాల్ టికెట్లు

సాక్షి, సిటీబ్యూరో: ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో హాల్ టికెట్లను సంబంధిత జూనియర్ కాలేజీ లాగిన్‌లో అందుబాటులో ఉంచినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దాసరి ఒడ్డెన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలల ప్రిన్సిపాల్స్ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసి ఈ నెల 4వ తేదీ సాయంత్రంలోపు అందజేయాలని సూచించారు.

ఉష్ణోగ్రత

గరిష్టం	కనిష్టం
42.6°	30.0°

న్యూస్‌రీల్

పాలపిట్ట పార్కులో సైకిల్ దినోత్సవం



రాయదుర్గం: కొండాపూర్‌లోని పాలపిట్ట సైక్లింగ్ పార్కులో ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్ (హెచ్‌సీసీ), స్మార్ట్ బైక్, వరల్డ్ సైక్లింగ్ అలయన్స్, బ్రస్సెల్స్, తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రధాన సైక్లింగ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఔత్సాహిక సైక్లిస్టులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జూన్ 5వ తేదీన పాలపిట్ట సైక్లింగ్ పార్కులో జీ20 ప్రతినిధుల కోసం టీఎస్ఎఫ్‌డీసీ సహకారంతో ప్రత్యేక సైక్లింగ్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ఈవెంట్‌లో జీ20 దేశాల నుంచి 200 మంది ప్రముఖులు కూడా పాల్గొంటారు. దీన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. వరల్డ్ సైక్లింగ్ అలయెన్స్ (డబ్ల్యూసీఏ) తొలి ఉపాధ్యక్షుడు డివి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐసీసీలో పెడల్ ఫర్ హెల్త్ సైక్లథాన్



మాదాపూర్: మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా శనివారం పెడల్ ఫర్ హెల్త్ పేరిట ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వశాఖ, ఫెడల్ ఫర్ హెల్త్ సైక్లథాన్‌ను హ్యాపీ హైదరాబాద్, బీవైసీఎస్ ఇండియా, హైదరాబాద్ సైక్లింగ్ రివల్యూషన్ సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో భారతప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ వివేక్‌చౌహాన్, హైదరాబాద్ సైకిల్ మేయర్ సంతాన సెల్వన్, తెలంగాణ ఆరోగ్యశాఖ కమిషనర్ శ్వేతా మహంతి, మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి పాల్గొన్నారు.

కేన్సర్‌ను జయించా.. కొత్త జీవితం ఆరంభించా..

- పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీతా కృష్ణన్



బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో కేన్సర్ చాంపియన్స్ యునైటెడ్ పేరుతో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. కేన్సర్‌పై విజయం సాధించిన వారంతా ఒకే దగ్గరికి చేరడానికి, వారిలో స్ఫూర్తిని నింపడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అపోలో కేన్సర్ ఆస్పత్రి డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి వెల్లడించారు. ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీతా కృష్ణన్, మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ఐక్యతా భావాన్ని పెంపొందించి కేన్సర్‌పై విజయం సాధించిన వారి అనుభవాలను పంచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. గతేడాది మే నెలలో తనకు ఊపిరితిత్తుల కేన్సర్ ఉన్నట్లుగా నిర్ధారణ అయిందన్నారు. కేన్సర్ ఉన్నట్లు తెలియగానే షాక్‌కు గురయ్యానని వెల్లడించారు. అయితే.. ఏ మాత్రం కుంగిపోకుండా ప్రారంభంలోనే రోగ నిర్ధారణ చేయించుకొని కొత్త జీవితం ప్రారంభించానని చెప్పారు. కార్యక్రమంలో సినీనటి డింపుల్ హయతి, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

గోరటి వెంకన్నకు 'గీతం' గౌరవ డాక్టరేట్



పటాన్‌చెరు టౌన్: తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పిల్లల్ని పెద్ద చేస్తారని, అలాగే అధ్యాపకులు, విద్యావేత్తలు వారికి నిబద్ధతతో విద్యాబోధన చేస్తారని, వీరిద్దరి పట్ల విద్యార్థులు కృతజ్ఞతతో ఉండాలని హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) వ్యవస్థాపక డీన్ ప్రొఫెసర్ ప్రమత్ రాజ్ సిన్హా అన్నారు. పటాన్‌చెరులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శనివారం 14వ పట్టభద్రుల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, రచయిత, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్నకు గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించారు. పల్లె నేపథ్యం కలిగిన తనకు గీతం వారు డాక్టరేట్ ఇవ్వడం సంతోషంగా ఉందని గోరటి పేర్కొన్నారు.

సైక్లింగ్‌తో చక్కని ఆరోగ్యం



సైక్లథాన్‌లో పాల్గొన్న డీజీపీ అంజనీకుమార్



ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను అందజేసిన తరుణి సంస్థ



సమావేశంలో మాట్లాడుతున్న డీజీపీ అంజనీకుమార్

సైకిల్ తొక్కండి.. ఆరోగ్యంగా ఉండండి అంటూ డీజీపీ అంజనీకుమార్ ఔత్సాహికులను ఉత్సాహపరిచారు. వరల్డ్ సైకిల్ డే సందర్భంగా శనివారం తరుణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సహకారంతో నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన సైక్లథాన్‌లో ఆయన పాల్గొని సందడి చేశారు. సైకిల్ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైక్లింగ్ కోసం ప్రత్యేక రోడ్డు మార్గాలను ఏర్పాటుచేస్తోందని తెలిపారు. ఆరోగ్యానికి, పర్యావరణ హితానికి సైకిళ్లను విరివిగా వినియోగించాలని సూచించారు.

- ఖైరతాబాద్

కాసులేనా.. వసతులేవీ?

కనీస సదుపాయాలు లేకుండానే హెచ్‌ఎండీఏ భూముల వేలం

- ఉప్పల్ భగాయత్‌లో ఉప్పొంగుతున్న మురుగు
- రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, తాగునీరు, పార్కులు లేకుండానే వేలం
- ముచ్చటగా మూడోసారి ఆన్‌లైన్ బిడ్డింగ్‌కు చర్యలు
- ఆందోళనలో స్థానికులు





ఉప్పల్ భగాయత్‌లో పారుతున్న మురుగు

సాక్షి, సిటీబ్యూరో: ఉప్పల్ భగాయత్...హైదరాబాద్ మహానగరానికి తూర్పు ముఖద్వారంలో హెచ్ఎండీఏ ఏర్పాటు చేసిన అతిపెద్ద లేఅవుట్. వరంగల్ ప్రధాన రహదారికి, విజయవాడ హైవేకు అందుబాటులో ఉన్న ఉప్పల్ భగాయత్ ఇప్పుడు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా మారింది. మెట్రోస్టేషన్‌కు అందుబాటులో ఉన్న ఈ లేఅవుట్‌లో వందలాది మంది మధ్యతరగతి వేతన జీవులు ప్లాట్లు, ఫ్లాట్లు కొనుగోలు చేశారు. నగరానికి తూర్పు వైపున ఆకాశ హర్మ్యాలను తలపించే బహుళ అంతస్తుల భవనాలతో ఉప్పల్ భగాయత్ ప్రత్యేకతను సంతరించుకుంటుందని భావించారు. కానీ ఇప్పుడు ఉప్పల్ భగాయత్ మేడిపండును తలపిస్తోంది. రోడ్లు, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి కనీస సదుపాయాలు కూడా లభించడం లేదని స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు రెండుసార్లు ఉప్పల్ భగాయత్‌లో స్థలాల అమ్మకానికి ఆన్‌లైన్ బిడ్డింగ్ నిర్వహించిన హెచ్ఎండీఏ రూ.వందల కోట్లు ఆర్జించింది. తాజాగా మూడోసారి మరో 63 ప్లాట్ల బిడ్డింగ్‌కు నోటిఫికేషన్ విడుదల చేసింది. స్థలాల వేలం ద్వారా భారీ ఎత్తున సొమ్ము చేసుకోవడమే లక్ష్యంగా వేలం నిర్వహించడం పట్ల స్థానికులు తీవ్ర అభ్యంతరం చెబుతున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించకుండా బిడ్డింగ్ నిర్వహించడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆదాయమే లక్ష్యంగా...

సాధారణంగా ప్రైవేట్ రియల్ఎస్టేట్ సంస్థలు ఏర్పాటు చేసే వెంచర్‌లలో ఎలాంటి లోపాలు ఉన్నా లే అవుట్ అనుమతులు ఇచ్చేందుకు హెచ్ఎండీఏ అధికారులు నిరాకరిస్తారు. రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, తదితర సదుపాయాలన్నీ పక్కాగా ప్రణాళికాబద్ధంగా ఉంటేనే అనుమతి లభిస్తుంది. కానీ హెచ్ఎండీఏ స్వయంగా ఏర్పాటు చేసే లే అవుట్‌లలో మాత్రం ఈ నిబంధనలు అమలుకు నోచకపోవడం గమనార్హం. హైదరాబాద్ మెట్రో రైల్ కోసం ప్రభుత్వం రైతుల నుంచి పెద్ద మొత్తంలో భూములను సేకరించింది.ఇలా ఉప్పల్ భగాయత్‌లో సేకరించిన సుమారు 713 ఎకరాల భూములలో 90 ఎకరాల వరకు మెట్రో రైల్ కోసం, మరో వంద ఎకరాల వరకు వాటర్‌బోర్డుకు కేటాయించారు. మిగతా భూమిలో లే అవుట్‌ను అభివృద్ధి చేశారు. రైతుల నుంచి సేకరించిన భూమికి ఎకరానికి వెయ్యి గజాల చొప్పున అందజేశారు. మరో 413 ఎకరాల్లో హెచ్ఎండీఏ ప్లాట్ల విక్రయానికి చర్యలు చేపట్టింది. ఇందుకోసం అప్పట్లో వేసిన రోడ్లన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. స్తంభాలు నాటారు. కానీ వీధిలైట్లను ఏర్పాటు చేయలేదు. దీంతో స్థానికంగా ఉంటున్న ప్రజలే ప్రస్తుతం లైట్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. 2014లో ఈ లేఅవుట్‌ను అభివృద్ధి చేశారు. 450 గజాల నుంచి గరిష్టంగా 11 వేలకు పైగా చదరపు గజాల వరకు విస్తీర్ణం కలిగిన సుమారు 3500 ప్లాట్లను హెచ్ఎండీఏ ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా అమ్మకానికి పెట్టింది. రెండుసార్లు వేలం నిర్వహించారు. గరిష్టంగా గజానికి రూ.లక్ష, సగటున రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు డిమాండ్ వచ్చింది. దీంతో రూ.వందల కోట్ల ఆదాయం లభించింది. ప్రస్తుతం ఉప్పల్ భగాయత్ అభివృద్ధిని మాత్రం విస్మరించారు.

అడుగడుగునా సమస్యలే..

- ఉప్పల్ నుంచి నాగోల్ వైపు వెళ్లే ఒక్క వంద మీటర్ల రోడ్డు మినహా మిగతా అన్ని రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాలకు కనీసం రోడ్లు కూడా లేవు.
- మురుగునీరు పొంగి రోడ్లపైకి వచ్చి చేరుతుంది. మురుగునీటి నిర్వహణ దారుణంగా ఉందని ఇప్పటికి స్థానికులు అనేకసార్లు అటు హెచ్ఎండీఏకు, ఇటు జలమండలికి మొర పెట్టుకున్నారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విస్మయం వ్యక్తం చేశారు.
- వీధి లైట్లను స్థానికులే ఏర్పాటు చేసుకున్నారు. వాటికి టైమర్లు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.
- భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. మంచి నీటి సదుపాయం లేదు. కృష్ణా జలాల కోసం పైపు లైన్‌లు వేసి వదిలేశారు. ఇంకా 10 కి.మీ వరకు పైపు లైన్‌లు మిస్సింగైనట్లు తెలిసింది.
- ప్రస్తుతం అపార్ట్‌మెంట్లలో, ఇళ్లల్లో సుమారు 350కిపైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. లే అవుట్ నిబంధనల మేరకు కచ్చితంగా పార్కులు ఉండితీరాలి. కానీ ఉప్పల్ భగాయత్‌లో ఒక్క పార్కు కూడా లేదు.

ఈ నెల 30న బిడ్డింగ్ ...

ఎలాంటి అభివృద్ధి చేపట్టకుండానే మూడోదశ ఆన్‌లైన్ బిడ్డింగ్‌కు హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ విడుదల చేసింది. 63 ప్లాట్‌లను విక్రయించనున్నారు. గజానికి రూ.35000 చొప్పున కనీస ధర నిర్ణయించారు. కనీస బిడ్ పెంపుదల రూ.500 వరకు ఉంటుంది. ఆసక్తిగల నిర్మాణదారులు, రియల్టర్లు, కొనుగోలుదారులు ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని హెచ్‌ఎండీఏ అధికారులు తెలిపారు. మరుసటి రోజు అంటే జూన్ 28వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు వెయ్యి చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు రూ.5 లక్షలు, వెయ్యి చదరపు గజాల కంటే ఎక్కువ ఉన్న ప్లాట్లకు రూ.10 లక్షల చొప్పున డిపాజిట్ చెల్లించవలసి ఉంటుంది.ఈ నెల 30వ తేదీన రెండు సెషన్‌లలో బిడ్డింగ్ నిర్వహిస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 32 ప్లాట్‌లకు, తిరిగి మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు 31 ప్లాట్‌లకు బిడ్డింగ్ ఉంటుంది.

యూజర్ బాదుడు

- మెట్రో రైల్ స్టేషన్లలో చార్జీల మోత
- మరుగుదొడ్ల వినియోగానికి రూ.2 నుంచి రూ.5
- ఎల్‌బీనగర్–మియాపూర్ కారిడార్‌లో అమలు – త్వరలో మిగతా కారిడార్లలో..



మెట్రో స్టేషన్‌లో పెట్టిన చార్జీల పట్టిక

సాక్షి, సిటీబ్యూరో: మెట్రో రైల్ స్టేషన్లలో యూజర్ చార్జీలను అమల్లోకి తెచ్చారు. ఇప్పటి వరకు నగరంలోని అన్ని మెట్రో స్టేషన్లలో ఉచితంగానే టాయిలెట్లను వినియోగించుకొనే సదుపాయం ఉంది. వివిధ స్టేషన్ల నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులు మెట్రో రైల్ ప్రయాణ సదుపాయంలో భాగంగానే టాయిలెట్‌లను వినియోగించుకున్నారు. తాజాగా హైదరాబాద్ మెట్రో రైల్ ఎల్ అండ్‌టీ సంస్థ ప్రయాణికులపై భారాన్ని మోపుతూ టాయిలెట్ల వినియోగానికి రూ.2 నుంచి రూ.5 చొప్పున రుసుమును విధించింది. మూత్రవిసర్జనకు రూ.2, మరుగుదొడ్ల వినియోగానికి రూ.5 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు టాయిలెట్ల నిర్వహణ బాధ్యతను సులభ్ కాంప్లెక్స్‌కు అప్పగించారు. ప్రస్తుతం ఎల్‌బీనగర్ నుంచి మియాపూర్ వరకు ఉన్న స్టేషన్లలో రుసుము వసూలు చేస్తుండగా.. ఒకటి రెండు రోజుల్లో ఉప్పల్–రాయదుర్గం, జేబీఎస్–ఎంజీబీఎస్ కారిడార్‌లలోని అన్ని స్టేషన్లలో యూజర్ చార్జీలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు.

ఉచితానికి చెల్లు..

ఇప్పటికే ఎలాంటి సదుపాయం లేకుండానే వాహనదారుల నుంచి అడ్డగోలుగా పార్కింగ్ చార్జీలను వసూలు చేస్తుండగా తాజాగా ప్రయాణంలో భాగంగా ఉన్న టాయిలెట్ సదుపాయాలను సొమ్ము చేసుకొనేందుకు కాంట్రాక్ట్‌కు ఇవ్వడం గమనార్హం. నగరంలోని మెట్రో స్టేషన్‌లలో ఎలాంటి పైకప్పులు లేకపోవడంతో వాహనాలు ఎండలోనే పార్కింగ్ చేయాల్సివస్తోంది. గంటల తరబడి ఎండలో ఉండడంతో అవి దెబ్బ తింటున్నాయి. పార్కింగ్ ఫీజు కచ్చితంగా వసూలు చేసినప్పటికీ అందుకనుగుణమైన సదుపాయాలు మాత్రం ఉండడం లేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం టాయిలెట్ల వినియోగాన్ని భారంగా మార్చడం దారుణమంటున్నారు.

స్టేషన్ల పేరు మారింది..

ఎల్‌బీనగర్, లక్డీకాపూల్ మెట్రో స్టేషన్ల పేర్లు మార్చారు. ఎల్‌బీనగర్ స్టేషన్ ఇక నుంచి వాసవి ఎల్‌బీనగర్ స్టేషన్‌గానూ, లక్డీకాపూల్ స్టేషన్‌ను ఎన్ఎండీసీ లక్డీకాపూల్ స్టేషన్‌గానూ మార్పు చేసినట్లు అధికారులు తెలిపారు.

ట్యాంక్‌బండ్‌పై రోడ్డు ప్రమాదం

- సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దుర్మరణం



మనోజ్‌కుమార్ (ఫైల్)

చిక్కడపల్లి: ట్యాంక్‌బండ్‌పై శనివారం తెల్లవారుజామున ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దుర్మరణం చెందాడు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. శామీర్‌పేట అలియాబాద్‌కు చెందిన లక్ష్మీనారాయణ పెద్ద కుమారుడు మనోజ్ కుమార్ (34) హైటెక్ సిటీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. శనివారం తెల్లవారుజామున విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై వస్తుండగా.. సికింద్రాబాద్ నుంచి అఫ్జల్‌గంజ్‌కు వెళ్తున్న వెళ్తున్న ట్రావెల్స్ బస్సు అతివేగంతో వచ్చి మనోజ్ కుమార్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని దోమలగూడ పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మనోజ్‌కుమార్ మృతి చెందాడు. బస్సు డ్రైవర్ సయ్యద్ వసీం షాషాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదం జరిగిన ట్యాంక్‌బండ్‌పై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. కేసు దర్యాప్తు దోమలగూడ ఇన్‌స్పెక్టర్ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఐ.శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు.

ఆల్‌నైన్ @ రూ.9 లక్షలు



ఒక్కరోజే రూ.35.62 లక్షల ఆదాయం

- ఆర్టీఏ ప్రత్యేక నంబర్లపై వాహనదారుల క్రేజ్

సాక్షి, సిటీబ్యూరో: ఆర్టీఏ ప్రత్యేక నంబర్లపై వాహనదారులు మరోసారి క్రేజ్‌ను చాటుకున్నారు. శనివారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో ప్రత్యేక నంబర్లపై జరిగిన ఆన్‌లైన్ బిడ్డింగ్‌కు అనూహ్యమైన స్పందన లభించింది. శనివారం ఒక్క రోజే ప్రత్యేక నంబర్లపై రూ.35,62,691 ఆదాయం లభించింది. టీఎస్ 09 జీబీ 9999 నంబర్ కోసం అస్పైర్ హోమ్స్ అండ్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో రూ.9 లక్షలు చెల్లించి సొంతం చేసుకుంది. టీఎస్ 09 జీసీ 0009 నంబర్ కోసం ఏహెచ్ఎస్ ఆర్ట్ హోమ్స్ స్టూడియో ఎల్ఎల్‌పీ సంస్థ రూ.8,90,000 చెల్లించి నంబర్‌ను దక్కించుకుంది. టీఎస్ 09 జీసీ 0001 నంబర్ కోసం జ్యోతి సుప్రియ అనే వాహన యజమాని రూ.2,62,113 చెల్లించారు. టీఎస్ జీసీ 0006 కోసం నామాల పురుషోత్తమరావు అనే వాహనదారు ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో రూ.2,16000 చెల్లించారు. టీఎస్ 09 జీసీ 0005 నెంబర్ కోసం కమలేష్ గ్రూప్ ఆఫ్ రెస్టారెంట్స్‌అండ్ కేఫ్ రూ.1,45,555 చెల్లించింది. మరో నంబర్ టీఎస్ జీసీ 0007 కోసం చోటానాయుడు కామిరెడ్డి రూ.1,11,112 చెల్లించారు. టీఎస్09 జీసీ 0004 కోసం ఎస్‌కే కార్ లాంజ్ రూ.1,06,001 చెల్లించింది. ప్రత్యేక నంబర్లను ఆన్‌లైన్ బిడ్డింగ్ పరిధిలోకి తెచ్చిన తర్వాత నచ్చిన నంబర్ కోసం ఎక్కువ మంది వాహనదారులు పోటీపడేందుకు అవకాశం లభించింది. దీంతో రవాణాశాఖకు ఆయా నంబర్లపై ఆదాయం కూడా పెరిగినట్లు అధికారులు తెలిపారు.

200 పనులు.. రూ. 7,645 కోట్లు

తొమ్మిదేళ్లలో జీహెచ్‌ఎంసీ చేసిన పనులు

సాక్షి, సిటీబ్యూరో: ఏ స్థానిక సంస్థ అయినా పారిశుద్ధ్యం, దోమల నివారణ, రోడ్లపై గుంతల పూడ్చివేత వంటి కార్యక్రమాలు నిర్వహించడానికే పలు అవస్థలు పడుతుంది. అలాంటిది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. సొంత నిధులతో పాటు బాండ్ల జారీ ద్వారా, బ్యాంకు రుణాల ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ) కింద ఫ్లైఓవర్లు, వ్యూహాత్మక నాలా అభివృద్ధి పథకం(ఎస్ఎన్‌డీపీ) ద్వారా నాలాల అభివృద్ధి పనులతో పాటు వివిధ ప్రాంతాల్లో జంక్షన్ల అభివృద్ధి, మోడల్ మార్కెట్లు, ఫిష్‌మార్కెట్లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, ఫుట్‌పాత్‌లు, పార్కులు.. ఇలా వివిధ రకాల అభివృద్ధి పనులు చేస్తోంది.

జీతాలకు ఇబ్బందులైనా..

ఓవైపు నెలనెలా సిబ్బంది జీతాల చెల్లింపులకు ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా చేస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక గడచిన తొమ్మిది సంవత్సరాల్లో చేసిన దాదాపు 200 పెద్ద పనులకు (ఎస్ఎన్‌డీపీ యేతర) రూ. 7,645 కోట్లు ఖర్చు చేసింది. అన్ని పనులనూ లెక్కిస్తే ఈ మొత్తం ఇంకా ఎక్కువే ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ పనులు చేయడం ద్వారా ఎన్నో మౌలిక సదుపాయాలు సమకూరాయన్నారు. నగర జనాభా రోజురోజుకూ పెరుగుతుండటం, శివార్లు విస్తరిస్తుండటంతో మౌలిక సదుపాయాల కల్పనకు ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు.

దయచేసి వినండహో!

- ట్రాఫిక్ కూడళ్లలో ఆర్థిక నేరాలపై అవగాహన
- ఆడియో వాయిస్ ఓవర్ల ద్వారా ప్రచారం



సాక్షి, సిటీబ్యూరో: ఆర్థిక నేరాలు, గొలుసుకట్టు మోసాలు, గుర్తింపులేని చిట్ ఫండ్స్ వంటి వ్యవస్థీకృత ఆర్థిక నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు ప్రజలకు వినూత్న పద్ధతిలో అవగాహన కల్పించేందుకు సిద్ధమయ్యారు. ట్రాఫిక్ కూడళ్లు, బస్టాప్‌లు తదితర రద్దీ ప్రదేశాల వద్ద ఆడియో వాయిస్ ఓవర్ల ద్వారా ఆర్థిక నేరాల గురించి అవగాహన కల్పించాలని నిర్ణయించారు. పోస్టర్లు, కర పత్రాలతో అవగాహన చేపట్టనున్నారు. శనివారం సైబరాబాద్‌లో ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) అధునాతన వసతులతో పునరుద్ధరించిన భవనాన్ని సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక నేరాలను పరిశోధించేందుకు 2018 జూలై లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఎకనామిక్ అఫెన్స్ వింగ్‌ను ప్రారంభించామన్నారు. ప్రస్తుతం ఈఓడబ్ల్యూ కేంద్రాన్ని మరింత బలోపేతం గా మారుస్తూ ఆధునికీకరించినట్లు చెప్పారు. ఈఓడబ్ల్యూ కేంద్రం డీసీపీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఉంటుందన్నారు. వ్యవస్థీకృత ఆర్థిక నేరాల పరిశోధన త్వరితగతిన పూర్తిచేసి నేరగాళ్లకు శిక్ష పడేటట్లు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కార్యక్రమంలో సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ నాయక్, డీసీపీలు నారాయణ రెడ్డి, నితికా పంత్, టి. శ్రీనివాసరావు, రితిరాజ్, యోగేష్ గౌతమ్, కవిత, జగదీశ్వర్ రెడ్డి, సందీప్, అదనపు డీసీపీలు నంద్యాల నరసింహారెడ్డి, రష్మీ పెరుమాల్, నరసింహారెడ్డి, రవి కుమార్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిప్పుల కొలిమి

నగరంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

సాక్షి, సిటీబ్యూరో: సూరీడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఉదయం 7 గంటల నుంచే ఎండల తీవ్రత దడ పుట్టిస్తోంది. భగభగలతో నగర వాసులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వేడిమితో ఇంటా.. బయటా ఇబ్బందులు తప్పడం లేదు. ఉద్యోగాలకు, అత్యవసర పనులకు ఇళ్ల నుంచి వెళ్తున్న వారు తిరిగి వచ్చేసరికి అస్వస్థతకు గురవుతున్నారు. రోడ్ల వెంట తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు విక్రయించే చిరువ్యాపారులు ఎండల ధాటికి విలవిల్లాడుతున్నారు. వేసవికాలం ముగుస్తున్న తరుణంలో ఎండలు భగ్గుమంటున్నాయి. నైరుతి రుతుపవనాలు మరో వారం, పది రోజుల్లో రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నప్పటికీ.. ఎండల ప్రభావం ఏ మాత్రం తగ్గడం లేదు. శనివారం గరిష్ట ఉష్ణోగ్రత 42.4, కనిష్ట ఉష్ణోగ్రత 30 డిగ్రీలుగా నమోదైంది. ఈ వేసవిలో అత్యధికంగా సగటు ఉష్ణోగ్రత నమోదు కావడం ఇదే తొలిసారి. మొత్తం మీద సాధారణ ఉష్ణోగ్రత కంటే 3.5 డిగ్రీలు అధికంగా నమోదైంది.



నెక్లెస్ రోడ్డులో..

నగరంలో ప్రాంతాలవారీగా ఉష్ణోగ్రతలు ఇలా..

ప్రాంతం	ఉష్ణోగ్రత
గణాంక భవన్	42.6
గచ్చిబౌలి	41.9
ఉప్పల్ మారుతీనగర్	41.5
బీహెచ్ఈఎల్	41.4
పటాన్‌చెరు	41.2
జీడిమెట్ల	41.1
గోల్కొండ	41.1
శ్రీనగర్ కాలనీ	40.9



ట్యాంక్‌బండ్‌పై గొడుగులతో..

ద్వితీయ వర్ధంతి



మరణం : 04.06.2021

కీ॥శే॥ చిర్రబోయిన వీరమణి యాదవ్

భర్త : కీ॥శే॥ చిర్రబోయిన నాగయ్య యాదవ్

ప్రేమానురాగాలతో, ఆప్యాయతతో మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన అమృతమూర్తి, మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మీ తీపిజ్ఞాపకాలు మా మదిలో చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు - కోడళ్లు

సి. శంకర్ యాదవ్ - లక్ష్మి సి. పాండు యాదవ్ - లక్ష్మి
సి. క్రిష్ణా యాదవ్ (కిట్టు) - నీల పి. తిరుమల్ వంశీ - హైమ
సి. రాజు యాదవ్ - వరలక్ష్మి సి. ఈశ్వర్ యాదవ్ - శ్రీలక్ష్మి
సి. సాయి యాదవ్ - పల్లవి కూతుళ్లు - అల్లుళ్లు మనుమలు, మనుమరాండ్లు

JAI BHAVANI GROUP

అల్లాడి పెంటయ్య నగర్, మైసమ్మగుడి దగ్గర, వెస్ట్ మారేడుపల్లి, సికింద్రాబాద్

ద్వితీయ వర్ధంతి



మరణం : 04.06.2021

కీ॥శే॥ చిర్రబోయిన వీరమణి యాదవ్

భర్త : కీ॥శే॥ చిర్రబోయిన నాగయ్య యాదవ్

ప్రేమ, వాత్సల్యాలే ఊపిరిగా జీవించి, కుటుంబ శ్రేయస్సుకు అహర్నిశలు శ్రమించిన మీరు మా మధ్య లేరన్న నిజాన్ని నమ్మలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శోకతప్త హృదయాలతో...

కూతుళ్లు - అల్లుళ్లు

కౌసల్య - కీ.శే. కిష్టయ్య కీ.శే. ఎంకమ్మ - భాగయ్య
యశోద - బాలయ్య పద్మ - రమేష్
శోభ - రమేష్ సరిత - కీ.శే. పెద్దిరాజు
అనిత - రవి మనుమలు, మనుమరాండ్లు

అల్లాడి పెంటయ్య నగర్, మైసమ్మగుడి దగ్గర, వెస్ట్ మారేడుపల్లి, సికింద్రాబాద్

ట్రాఫిక్ పోలీసులను దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ యువతికి మద్దతుగా వచ్చిన ఓ వ్యక్తి విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అసభ్యపదజాలంతో దూషించడమే కాకుండా వారి విధులకు ఆటంకం కలిగించిన ఘటనలో నిందితుడిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే... బంజారాహిల్స్ ట్రాఫిక్ సీఐ టి.నరసింహరాజు, ఎస్ఐ మల్లికార్జున్, కానిస్టేబుల్ కేశవ్ తదితరులు గత నెల 20వ తేదీ అర్ధరాత్రి బంజారాహిల్స్ రోడ్ నెం.14లోని స్టడీ సర్కిల్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ఓ యువతి (30) మద్యం సేవించి కారు నడుపుతూ పట్టుబడగా ఆమె శ్వాసపరీక్షలో 136 బీఏసీగా నిర్ధారణ అయింది. మద్యం మత్తులో కారు నడపవద్దని ఎవరినైనా డ్రైవర్‌ను పిలిపించుకోవాలని సీఐ ఆమెకు సూచించారు. వెంటనే ఆమె తన సన్నిహితుడు సంజయ్‌కు ఫోన్ చేసి అక్కడికి పిలిపించగా ఆయన రావడంతోనే పోలీసులపై విరుచుకుపడ్డాడు. మీకు చట్టం తెలియదా అంటూ దుర్భాషలాడాడు. క్యాబ్ బుక్ చేసుకొని వెళ్లిపోయిన అనంతరం అదే రోజు రాత్రి సంజయ్ తన ఫోన్ ద్వారా సీఐకి బెదిరింపు మెసేజ్‌లు పంపించాడు. మీకు చట్టం తెలియదా, అవగాహన లేదా..? మీ డీజీని తిడతా.. మీ సీపీని తిడతా.. ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరించాడు. పోలీసుల మనోభావాలు దెబ్బతినే విధంగా హెచ్చరికలు జారీ చేశాడు. ఇందుకు సంబంధించిన వాయిస్ రికార్డ్‌లు కూడా తన వద్ద ఉన్నాయని సీఐ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు సంజయ్‌పై ఐపీసీ సెక్షన్ 186, 189, 504, 506 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిజైన్...మెరిసెన్...

సాక్షి, సిటీబ్యూరో: కాబోయే డిజైనర్లు ప్రదర్శించిన సరికొత్త డిజైన్లు అందర్నీ ఆకట్టుకున్నాయి. నగరానికి చెందిన అర్నిత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డిజైనర్ షో వావ్ అనిపించింది. ఔత్సాహిక డిజైనర్లు, ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు రూపొందించిన పలు రకాల ఆసక్తికరమైన ఆకట్టుకునే దుస్తులను శనివారం మల్కాజ్‌గిరిలోని సినీపోలీస్, అమోఘం ప్రాంగణంలో మోడల్స్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ జెన్నీ కాస్టెల్లా మాట్లాడుతూ ఇక్కడ ప్రదర్శించిన కలెక్షన్లను ఈనెల 4వ తేదీన తార్నాకలోని తమ క్యాంపస్‌లో కొలువుదీరనున్నాయని తెలిపారు.

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL — LIC HOUSING FINANCE LTD — With you, for your dream home

201, 2వ అంతస్తు, క్రిషి సఫైర్, సౌత్ బ్లాక్, సర్వే నం. 88, మాదాపూర్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, హైదరాబాద్- 500 081

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, (LIC HFL)** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ తనఖాపెట్టిన వ్యక్తులకు డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసులలో పేర్కొన్న చెల్లించవలసిన బకాయి మొత్తం తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు. అయితే రుణగ్రహీతలు/ తనఖాపెట్టిన వ్యక్తులు సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద మరియు సెక్షన్ 14 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన అస్తులను **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు.

క్ర. సం.	లోన్ నం./ రుణగ్రహీత/ సహ రుణగ్రహీత పేరు	అస్తి చిరునామా మరియు ఫ్లాట్ విస్తీర్ణం/ భూమి యొక్క UDS	రిజర్వు ధర	బయానా (రిజర్వు ధరలో 10%) తనిఖీ & తేది సమయం	బ్యాంక్ వివరాలు (దిగువ తెలిపిన వారికి బయానా బదిలీ చేయవలెను)
1.	లోన్ A/c 710100013473 & 710100013964 పేరు: క్రాంతి కుమార్ పోల తండ్రి యాదగిరి రావు	రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నం. 11381/2017 తేది 27.10.2017 ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్‌లో 1482 చ.అ. విస్తీర్ణం మరియు మొదటి అంతస్తులో 1482 చ.అ. విస్తీర్ణం బిల్టప్ ఏరియాతో 200 చ.గజాలు (167.22 చ.మీటర్లు) విస్తీర్ణంతో నల్గొండ, ఆనంద్‌నగర్, సర్వే నం.16, పి.నం.13 మరియు 8లోని ఇ.నం.5-8-176/1/1 భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల ప్లాట్, దక్షిణం: ఇతరుల ప్లాట్, తూర్పు: 20 అ.వెడల్పు రోడ్డు, పశ్చిమం: హమీదా బీ ప్లాట్.	రూ. 75,62,000/-	EMD- రూ. 7,56,200/- తనిఖీ: 16 జూన్ 2023 ఉ. 11 గం. నుండి సా. 5.00 గం. మధ్య	అకౌంట్ నంబర్ - HFLESEHYAP13473 IFSC కోడ్ - UTIB0CCH274 అస్తి Id - SEHYAP13473
2.	లోన్ A/c 710100012002 పేరు: చెల్లమల్ల రామ్ ప్రసాద్ గౌడ్	రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నం. 5770/2016 ప్రకారం 43 చ.గజాల అవిభాజ్య వాటా భూమి మరియు 1200 చ.అ. బిల్టప్ ఏరియాతో రంగారెడ్డి జిల్లా, కాప్రా సర్కిల్ మరియు మండలం, కుషాయిగూడ, మారుతి ఎన్‌క్లేవ్, సర్వే నం.188 మరియు 190లోని ప్లాట్ నం.98 మరియు 99, ఎస్ఎల్ హైట్స్, 3వ అంతస్తు, ఫ్లాట్ నం.303 సరిహద్దులు - సైట్ సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.97, దక్షిణం: ప్లాట్ నం.100, తూర్పు: ప్లాట్ నం.106 మరియు 107, పశ్చిమం: 40 అ.వెడల్పు రోడ్డు ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: కారిడార్, తూర్పు: ఎంట్రన్స్ మరియు కారిడార్, పశ్చిమం: ఖాళీ.	రూ. 30,60,000/-	EMD- రూ. 3,06,000/- తనిఖీ: 12 జూన్ 2023 & 20 జూన్ 2023 ఉ. 11 గం. నుండి సా. 5.00 గం. మధ్య	అకౌంట్ నంబర్ - HFLESEHYAP12002 IFSC కోడ్ - UTIB0CCH274 అస్తి Id - ESHYAP12002
3	లోన్ A/c 17064201010 పేరు: ఎం. ఆదిత్య రామ్	రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నం. 4268/2003 (సేల్ డీడ్ నం.4268/2003లోని పేజి (2)లో 7615/2002కు బదులుగా 7615/2001గా లింక్ డాక్యుమెంట్‌లో ఒక టైపోగ్రాఫికల్ పొరపాటు పేర్కొనబడింది) ప్రకారం 22 చ.గజాల అవిభాజ్య వాటా భూమి మరియు 884 చ.అ. బిల్టప్ ఏరియాతో రంగారెడ్డి జిల్లా, ఎటిబి నగర్ మున్సిపాలిటీ, ఉప్పల్ మండలం, కొత్తపేట గ్రామం, భగవతి ఎన్‌క్లేవ్, బ్లాక్ నం.4 వద్ద గల సర్వే నం.77, 81 నుండి 84, ఫ్లాట్ నం.68, 2వ అంతస్తులోని భాగం నం.1 సరిహద్దులు - సైట్ సరిహద్దులు: ఉత్తరం: 50 అ.వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.60, తూర్పు: 40 అ.వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నం.67, ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.2 మరియు మెట్లు, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పశ్చిమం: ఖాళీ.	రూ. 18,80,000/-	EMD- రూ. 1,88,000/- తనిఖీ: 19 జూన్ 2023 ఉ. 11 గం. నుండి సా. 5.00 గం. మధ్య	అకౌంట్ నంబర్ - HFLESEHYSE01010 IFSC కోడ్ - UTIB0CCH274 అస్తి Id - ESHYSE01010
4	లోన్ A/c 711600005702 & 711600006068 పేరు: మొవ్వ రవికుమార్	రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నం. 2652/2016 తేది 15.03.2016 మరియు రిలీజ్ డీడ్ నం.3587/2017 తేది 05.09.2017 ప్రకారం 992 చ.అ బిల్టప్ ఏరియా మరియు 183.33 చ.గ విస్తీర్ణం గల భూమితో ఖమ్మం జిల్లా, అరెంపుల గ్రామపంచాయతి, బారుగూడెం గ్రామం, సర్వే నం.64/ఏ, 64/బి, 70/బి1, 70/బి2, 70/బి3, 70/సి, 72/ఏ, 72/బి, 72/సి, ప్లాట్ నం.152లోని ఇల్లు - సైట్ సరిహద్దులు: ఉత్తరం: 33 అ.వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.151, తూర్పు: 33 అ.వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నం.153	రూ. 31,50,000/-	EMD- రూ. 3,15,000/- తనిఖీ: 19 జూన్ 2023 ఉ. 11 గం. నుండి సా. 5.00 గం. మధ్య	అకౌంట్ నంబర్ - HFLESEHYWA05702 IFSC కోడ్ - UTIB0CCH274 అస్తి Id - SEHYWA05702
5	లోన్ A/c 710500012516 పేరు: సిరివేరు అఖిలాష్	రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నం. 2642/2019 తేది 14.02.2019 ప్రకారం 7539 చ.అ మరియు 319.66 చ.గజాల విస్తీర్ణం గల ప్లాట్ (గ్రౌండ్‌ఫ్లోర్ + మొదటి అంతస్తు + 2వ అంతస్తు)తో తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, రాంపల్లి గ్రామం మరియు గ్రామపంచాయతి, శివదుర్గ కాలనీ, సర్వే నం.420లోని ప్లాట్ నం.41 ఉత్తర భాగం మరియు 42 సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.43, దక్షిణం: ప్లాట్ నం.41 భాగం, తూర్పు: 30అ.వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నం.17 మరియు 18	రూ. 1,57,00,000/-	EMD- రూ. 15,70,000/- తనిఖీ: 12 జూన్ 2023 & 20 జూన్ 2023 ఉ. 11 గం. నుండి సా. 5.00 గం. మధ్య	అకౌంట్ నంబర్ - HFLESEHYSE12516 IFSC కోడ్ - UTIB0CCH274 అస్తి Id - SEHYSE12516
6	లోన్ A/c 710100007274 పేరు:కట్టకోల శైలజ	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.4497/2014 తేది: 02-07-2014 ప్రకారం 2 చదరపు గజాల విస్తీర్ణంతో అవిభాజ్య భూమి వాటా (440 చ.గ మొత్తంలో) మరియు 850 చ.అ బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాతో సహా) మరియు 60 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియాతో రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మం., గాజులరామారం గ్రామం., మహదేవ పురం, సర్వే నం.లు 281, 282, 283, 284, 288 & 295, PNo. 75 & 76, భగవాన్ అర్కేడ్, 5వ అంతస్తు, F.No.501 మరియు సరిహద్దులు దిగువ విధంగా ఉన్నాయి: సైట్ సరిహద్దులు: ఉత్తరం: 30 అ.వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.లు 83 & 84, తూర్పు: ప్లాట్ నం.74, పడమర: ప్లాట్ నం.75. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఫ్లాట్ నం.502 & మెట్లు	రూ. 21,70,000/-	EMD- రూ. 2,17,000/- తనిఖీ: 13 జూన్ 2023 & 21 జూన్ 2023 ఉ. 11 గం. నుండి సా. 5.00 గం. మధ్య	అకౌంట్ నంబర్ - HFLESEHYAP07274 IFSC కోడ్ - UTIB0CCH274 అస్తి Id - SEHYAP07274
7	లోన్ A/c 1706 4049238 పేరు: తుఫాన్ అలి మొహమ్మద్	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 16310/2008 తేది: 04-12-2008 ప్రకారం 33 చ.గ.ల విస్తీర్ణంతో అవిభాజ్య భూమి వాటా (389 చ.గ.ల మొత్తంలో) మరియు బిల్టప్ ఏరియా 1030 చ.అ.లతో మెదక్ జిల్లా, రామచంద్రాపురం టౌన్ & మండలం, రోడ్ నం.3, కాకతీయ నగర్ వద్ద గల సర్వే నం. 196లో ఫ్లాట్ నం.67, ఇ.నం. 24-113 కలిగిన అవరణ, ట్రైటన్ రెసిడెన్సీ, 2వ అంతస్తులోని ఫ్లాట్ నం. 201-ఎ మరియు సరిహద్దులు దిగువ విధంగా ఉన్నాయి: సైట్ సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.72, దక్షిణం: GP మున్సిపల్ రోడ్డు, తూర్పు: ఇ.నం. 24-114, పడమర: ఇ.నం. 24-112. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఫ్లాట్ 203-సి, పడమర: పొరుగు వారి అపార్ట్‌మెంట్ భవనం.	రూ. 25,00,000/-	EMD- రూ. 2,50,000/- తనిఖీ: 13 జూన్ 2023 & 21 జూన్ 2023 ఉ. 11 గం. నుండి సా. 5.00 గం. మధ్య	అకౌంట్ నంబర్ - HFLESEHYAP49238 IFSC కోడ్ - UTIB0CCH274 అస్తి Id - SEHYAP49238
8	లోన్ A/c 712200001187 పేరు: శ్రీనివాస రావు నడిగట్ల	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 1352/2014 తేది: 14-03-2014 ప్రకారం 20 చ.గ.ల విస్తీర్ణంతో అవిభాజ్య భూమి వాటా (600 చ.గ.ల మొత్తంలో) మరియు బిల్టప్ ఏరియా 1040 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు కార్‌పార్కింగ్‌తో సహా)తో రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, బంద్లగూడ జాగీర్ గ్రామం, & GP, సర్వే నం.75, ప్లాట్ నం.74, 75, ప్రైమ్ ఎన్‌క్లేవ్, 2వ అంతస్తు, ఫ్లాట్ నం.204 మరియు సరిహద్దులు దిగువ విధంగా ఉన్నాయి: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఫ్లాట్ నం.203, తూర్పు: ఖాళీ, పడమర: లిఫ్ట్ & 7-0 అ.ల వెడల్పు గల కారిడార్.	రూ. 23,40,000/-	EMD- రూ. 2,34,000/- తనిఖీ: 10 జూన్ 2023 & 17 జూన్ 2023 ఉ. 11 గం. నుండి సా. 5.00 గం. మధ్య	అకౌంట్ నంబర్ - HFLESEHYVT01187 IFSC కోడ్ - UTIB0CCH274 అస్తి Id - SEHYVT01187

ఇ-వేలం వెబ్‌సైట్	https://www.auctionbazaar.com
టెండర్/ సీల్డ్ బిడ్ దాఖలుకు ఆఖరి తేది	26/06/2023న సా.5.00 గం.ల లోగా (ఆన్‌లైన్ విధానంలో మాత్రమే)
ఇ-వేలం తేది	27/06/2023న మ.12.00 గం.ల నుండి మ.3.00 గం.ల వరకు

పైన తెలిపిన సదరు అస్తులు/ ప్రాపర్టీస్ యొక్క ఇ-వేలం అమ్మకం కొరకు ఈ బహిరంగ ప్రకటనకు (SARFAESI, చట్టం 2002లోని నియమ నిబంధనలు మరియు దాని క్రింద నియమాలు) తదుపరి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదికపైన సదరు అస్తుల కొనుగోలుకు సీల్డు కవర్‌లు లేదా ఆన్‌లైన్ విధానంలో LIC HFL ఆఫర్లు కోరుతోంది.

వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు దిగువ తెలిపిన విధంగా ఉన్నాయి

1. ఇ-వేలం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు అక్కడ ఏమి ఉన్నదో అదే"** ప్రాతిపదికపైన మరియు ఎటువంటి సహాయం లేని ప్రాతిపదికపైన జరుగుతుంది మరియు "ఆన్‌లైన్‌"లో నిర్వహించబడుతుంది. ఇ-వేలం LIC - హౌసింగ్ ఫైనాన్స్ ఆమోదిత ఇ-ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ **"మెసర్స్ అర్క ఇమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్"** ద్వారా నిర్వహించబడుతుంది. కాబోరు బిడ్డర్లు పోర్టల్ **https://auctionbazar.com**లో తమ పేర్లు తప్పక నమోదు చేసుకొని మరియు వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందవలెను. కాబోరు బిడ్డర్లు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ సర్వీస్ ప్రొవైడర్ **AUCTIONBAZAR.COM** నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవలెను. హెల్ప్‌లైన్ నం. **+91-9581498999, +91-9603716999**, ఇ-మెయిల్ ఐడి: **contact@auctionbazar.com.**
2. ఇ-వేలం అమ్మకం SARFAESI చట్టం/రూల్స్ 2002లో నిర్దేశపరిచిన నిబంధనలు మరియు దిగువ/వెబ్‌సైట్‌లో తెలిపిన నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. కాబోరు/పాల్గొనే బిడ్డర్లచే దాఖలు చేయబడే ఆఫర్/బిడ్ డాక్యుమెంట్లలోని నిబంధనలకు లోబడి కూడా ఉంటుంది.
3. ప్రతి బిడ్డరు ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనే నిమిత్తం అతని / ఆమె సొంత ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను. ఒకసారి కాబోరు బిడ్డరు **LICHFL** యొక్క అధీకృత అధికారి సమక్షంలో అర్హత పొందిన టెండరుదారుగా అధికారికంగా నమోదైతే, డాక్యుమెంట్ దాఖలు చేయడం ద్వారా ఇ-వేలం బిడ్డింగ్ ప్లాట్‌ఫారం ద్వారా పాల్గొనుటకు అతను/ఆమె ఆసక్తిని తెలియజేయవలసి ఉంటుంది. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ నుండి అతను/ఆమె లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ సేకరించుకొనుట టెండరుదారు/ఆన్‌లైన్ బిడ్డరు యొక్క సంపూర్ణ బాధ్యత.
4. పైన తెలిపిన అస్తుల కోసం ప్రతి అస్తికి విడిగా పైన తెలిపిన రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడవు. సదరు డిపాజిట్/లు గెలుపొందిన బిడ్డరు/ల విషయంలో సర్దుబాటు చేయబడును. లేనట్లయితే వాపసు చేయబడును. సదరు బయానా డిపాజిట్/లపై ఎటువంటి వడ్డీ రాదు. గెలుపొందిన బిడ్డరు చెల్లింపులు చేయడంలో విఫలమైతే లేదా ఏ విధంగా అయినా సీల్డ్ టెండరు/వేలం నియమ నిబంధనలను పాటించడంలో విఫలమైతే, ఇది వరకే డిపాజిట్ చేసిన మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది మరియు అతను/ఆమె అస్తి స్వాధీనం చేసుకోబడిన మొత్తంపై ఎటువంటి క్లెయిమ్‌ను కలిగి ఉండరు.
5. టెండర్లు తెరిచిన తరువాత రిజర్వు ధర కంటే తక్కువ కాకుండా తమ బిడ్లను దాఖలు చేసిన కాబోరు బిడ్డర్లకు అధీకృత అధికారి సంపూర్ణ విచక్షణ మేరకు బిడ్డింగ్ మొత్తాన్ని పెంచుకునేందుకు ఒక అవకాశం ఇవ్వబడుతుంది.
6. గెలుపొందిన బిడ్డరు/లు అమ్మకానికి సంబంధించి అధీకృత అధికారిచే ఆఫర్ అంగీకారం పొందిన మీదట వెంటనే ఇదివరకే చెల్లించిన బయానాను సర్దుబాటు చేస్తూ అమ్మకం ధరలో 25% మొత్తాన్ని డిపాజిట్ చేయవలెను. విఫలమైతే బయానా డిపాజిట్ స్వాధీనం చేసుకోబడుతుంది. అమ్మకం ధరలోమిగిలిన 75% మొత్తం అధీకృత అధికారి ఏకైక విచక్షణపై అమ్మకం నిర్ధారించిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. నిర్దేశిత కాలవ్యవధిలోగా మిగిలిన మొత్తం డిపాజిట్ చేయడంలో విఫలమైతే, డిపాజిట్ చేసిన మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. అధీకృత అధికారి స్వాధీనం చేసుకునేందుకు గెలుపొందిన బిడ్డరుకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వవలసిన అవసరం లేదు.
7. **ప్రతీ బిడ్ కోసం బిడ్డింగ్ ఇంక్రిమెంట్ కనీసం రూ.15000/- (పదిహేను వేల రూపాయలు మాత్రమే) లేదా రూ.15000/- (పదిహేను వేల రూపాయలు మాత్రమే) ఇంక్రిమెంట్ గుణకాలలో నిర్ణయించబడింది.**
8. బిడ్డర్లు "కొనుగోలుదారులకు హెచ్చరిక" (కొనుగోలుదారు జాగ్రత్త) సూత్రానికి లోబడి ఉండవలెను మరియు సంస్థ లేదా సెక్యూర్డ్ అస్తి యొక్క ఏవేని తాకట్టు రుణభారాలు, చట్టబద్ధ బకాయిలు, అస్తిపన్ను ఎరియర్స్, ఆదాయపన్ను, ఎక్సైజ్ సుంకం, లేబర్ బకాయిలు, విద్యుత్ మరియు నిర్వహణ బకాయిలు మొ॥ వాటిని కనుగొనేందుకు తమ సొంత తగు జాగ్రత్త వహించవలసిందిగా సూచించబడుతున్నారు. గెలుపొందిన బిడ్డరు అన్ని జిల్ గోయింగ్ అనగా మున్సిపల్ పన్నులు, నిర్వహణ/ సొసైటీ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు, నీటి ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు (వర్తిస్తే) లను, అమ్మకం ధర కాకుండా సంబంధిత అస్తులకు సంబంధించిన అన్ని అవుట్ గోయింగ్‌తో సహా ఏవేని మరియు అన్ని ఇతర అనుషంగిక ఛార్జీలు, వ్యయమును భరించవలెను.
9. గెలుపొందిన బిడ్డరు రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, పన్నుల వంటి అమ్మకం సర్టిఫికేట్‌పై చెల్లించదగు ఛార్జీలు/ఫీజులు లేదా అతను/ఆమె పేరున బదిలీ చేసిన సెక్యూర్డ్ అస్తిని వదిలి చెల్లించదగు ఏవేని ఇతర డ్యూటీలను భరించవలెను.
10. అమ్మకం సర్టిఫికెట్ గెలుపొందిన బిడ్డరు పేరున మాత్రమే మరియు పూర్తి /అమ్మకం ధర అందిన తరువాత మాత్రమే జారీ చేయబడుతుంది.
11. ఇ-వేలం అమ్మకం నియమనిబంధనల ప్రకారం పైన తెలిపిన అస్తుల కొనుగోలు కోసం కాబోరు బయ్యర్/కొనుగోలుదారును వారు తీసుకురావచ్చని రుణగ్రహీత/లు, తనఖాపెట్టిన వ్యక్తి/లు మరియు గ్యారంటార్/లకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
12. LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కార్యాలయం, మైత్రివనం, అమీర్‌పేట్, హైదరాబాద్ వద్ద అసలు అస్తి డాక్యుమెంట్ల భౌతిక తనిఖీకి ముందస్తు అపాయింట్‌మెంట్‌పై ఇవ్వబడును. (దక్షిణను రిఫర్ చేయండి)
13. ఎటువంటి కారణం లేదా ముందస్తు నోటీసు లేకుండా టెండరు అమ్మకం/వేలాన్ని రద్దుచేయుటకు/అంగీకరించుటకు/తిరస్కరించుటకు/మార్పు చేయుటకు / వాయిదా వేయుటకు/సవరించుటకు LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కు కలిగి ఉంది.
14. అధీకృత అధికారి ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు అస్తిపై ఎటువంటి ఇతర తాకట్టు రుణభారాలులేవు. అమ్మకానికి ఉంచిన అస్తికి సంబంధించి ప్రభుత్వానికి లేదా ఎవరికైనా ఏవేని ఛార్జీ, లీన్ మరియు తాకట్టు రుణభారం, అస్తి పన్ను లేదా ఏవేని ఇతర బకాయిలకు LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు బాధ్యత వహించరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనలు మరియు అస్తుల యొక్క పూర్తి వివరాల కోసం ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెసర్స్ అర్క ఇమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్" మరియు వెబ్‌సైట్ https://lic-housing.auctionbazar.com రిఫర్ చేయండి.

తేది: 04/06/2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

AUTO MOTIVE

- **Doctor Owner Mercedes Benz E class, BLACK 2019 June model FANCY Number 37000 km for sale Cont: 9849096488** [H-796792]

VEHICLE FOR SALE

- **RTC 3 Hire Buses Eicher** (Express) 51 Seater, Model 2019, For Sale. Call me Interested Persons only. Contact: 9700444477 [H-780905]

Education

- డైరెక్ట్ ఫైనల్‌ఇయర్ 10th, ఇంటర్, డిగ్రీ, PG, డిప్లొమా, 100% పాస్ గ్యారంటీతో జులై పరీక్షల్లో పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి, ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు ఫోన్ : 6305979755 [H-781429]

HOME TUTION

- NEET Physics Coaching by well Experienced Lecturer from A.P. Cell: 9866324681, P.Hanumantha Rao (P.H.R) [T-774063]

SPOKEN ENGLISH

Is English Troubling You?
Join us & Speak English Confidently
English Fluency Training
SUNDAY BATCH - FREE DEMO
for (8th, 9th & 10th Students)
VEGA'S
The Centre for English Language
Ph:8008216866

Real Estate

- 2,999/-కే గజం యాదాద్రి, జనగాం (జిల్లా) దగ్గర న్యూవెంచర్‌లో 121, 242, 605 గ॥ సైజు ప్లాట్స్ అమ్మబడును. క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 8309376230. [H-781219]
- గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సాసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6949]

COMMERCIAL

- **Commercial Space 5000-10,000sft** for sale, 3rd& 4th floor @ Mani Ratan Towers, Near Ramkote X Roads, Kachiguda, GHMC Approved & Bank Loan Facility available. Contact: 9849010077, 6301870439. [HA-1683]
- **Banjara Hills, Road No. 10, Hyderabad Commercial Space For Lease G+2 (9000Sqft. Each Floor) @ Rs. 22 per Sft. Ph: 9700906998** [H-780907]

FARM LAND

- 32 పండ్ల మొక్కలతో వాస్తుకు అనుగుణంగా, పక్కా రిజిస్ట్రేషన్‌తో 242 గ॥ ఫామ్‌ల్యాండ్ కేవలం 4 లక్షలకే కొనండి హీరో హోండా బైక్ ఉచితంగా పొందండి. ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే. 9398309264. [WA-6973]

FLAT FOR SALE

- **Charlapally, Ready to Occupy** 3BHK 1620 Sft. Flats Gated Community, Club House, Swimming Pool, No GST, Must See, Call : 9492427519 [H-780809]
- **Kollur Villas 150-500 Sq. Yards & Flats 26 Floors Hi-Rise 2,3 & 4BHK, 1050 Sft. to 2625 Sft. Flats for Sale. Ph : 9160038422** [H-780908]
- **Rajapushpa Provincia Apartments** - Kokapet, Beside My Home Avatar, Ring Road Facing, 3BHK 2 Flats, 23000 Sft. and 1730 Sft. 38th Floor, World Class Amenities, Investors share for Sale. Ph: 9848565240, 9908600433. [H-780862]

LAND FOR SALE

2500sq yard sale
at (V) Dontanpalli,
(M) Shankarpally
in front of ICFAI collage
full compound wall
per sq yard Rs.32000/-
negotiable. Full water
9347768712
8008007786

- **Old Bowenpally, Nr Ocimum** School, Progressive Colony, East Facing, 935sqft, 36UDS, 24hrs water, 36 lakhs Neg. Cont: 6300364724 [H-781217]
- **East/West facing 2BHK Premium Flats** (1110 sft) are for sale in Gajularamaram, KPHB. 56 LAKHS including amenities. No GST. OC RECEIVED ready to move in. 7569642628. [H-797537]
- **1BHK Flat for Sale: 550sft. Rate 26 Lakhs, Opp. Sharadha Theatre, Saroor Nagar, Dilsukhnagar Contact: 9010158837.** [HA-2797]
- **2BHK and 3BHK Flats are** Available at an Upcoming Ultra Luxurious Mega Gated Community Near Chandanagar, Ph: 7997659997. [H-780901]
- **Jeedimetla, TSIIC Colony, Shapur** Elite County, 2&3BHK, 1000Sft-1550Sft, GYM, Function Hall Play Area, Ready to Occupy 8790738313, 8008813256. [H-780859]

HOUSE FOR SALE

- చెంగిచెర్ల బస్ డిపో హిమగిరి కాలనీ లో న్యూ Indp. హౌస్, 184 Yds. G+1 E/F. 122 G+1 N/F & చౌదరిగూడలో 167 E, W/F రెడీ టు Occupy, లోన్ కలదు. ఫోన్ : 9246577319. [HA-93608]
- కుంట్లూరు "X" రోడ్, మెయిన్ రోడ్‌కి 3వ బిట్, Opp: HP పెట్రోల్ బంక్, హయత్‌నగర్, 105చ॥గ॥ W&S ఫేసింగ్ కార్నర్, 2BHK హౌస్ అమ్మబడును. రూ.50 లక్షలు. ఫోన్: 7989909205 [H-781697]
- **2BHK Flats & INDP Houses with** Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans. B.Bheem Reddy, Ph:8885060741, 9700974808. [HA-11221]
- **Hayathnagar, Near Bommalagudi Temple.** New House 200 sq. yards, North Facing G + 4. Each Floor 2 Flats 2BHK, 4th floor 3BHK & Penthouse for Sale Ph : 93905 18852 [H-781699]
- **Indp. House in Gated Community** 167 Sq.yds (30x50), 2BHK E/F, For Sale @ Srinagar Township, Torrur, Hayathnagar, Hyd. Ph: 8143555999 [H-780904]
- **Kukatpally Near Traffic Police Station G+4 Building 130 Yards, Rental Coming 1 Lakh Per Month. Ph: 9052825333.** [H-793697]

LAND FOR SALE

- యాదాద్రి జి॥ మాసాయిపేట గ్రా॥లో గుట్టకు 6కి.మీ. దూరంలో 5 గుంటలు & 10 గుంటలు E/F ఫామ్ ల్యాండ్ అమ్మకానికి కలదు. గుంట 3.69 లక్షలు. లిమిటెడ్ ఆఫర్ ఆయిల్ రైతు భూమి డెవలపర్స్. ఫోన్ : 9700480799, 8074438616. [H-781491]
- మహేశ్వరం రియల్ ఎస్టేట్: మన్‌సాన్ పల్లి, అమీర్‌పేట్, నాగారం, కందుకూరు, తుక్కుగూడలో ప్లాట్లు, వ్యవసాయ భూములు & లేఔట్ ప్లాట్లు అమ్మబడును. & కొనబడును. ఫోన్: 9177887748 [H-792886]
- నార్కట్‌పల్లి వివేరా హోటల్ వెనుక, హైదరాబాద్-విజయవాడ హైవే 11 ఎకరాలు, ఎర్రటి భూమి, ఉదయ సముద్రం కాలువ ప్రక్కన. ఫోన్ : 9848022133, 9000608511 [HA-3233]
- **Prime Property Industrial Land 1** acre North & South Facing Road, Built up area 25000Sq.Ft. at IDA Cherlapally Phase-2. Ph: 8639547482. [HA-02009]
- **2 Acres @ Padalapally(v), Thoopran** (M), Medak (Dist), Sy.no.185/అ1, Rs. 1.30Cr, P/Acre, Clear Title, Negotiable.PH:9177533961, 9440886371 [H-797643]
- **Ibrahimpatnam, From Sagar Road 3** KM Karnamguda, Eliminedu Tata Airospace Road, 20 Gunts (1/2 Acre) N/F, 60 Feet Road, Ph: 9704175105, 9848456899. [H-781600]

LEASE / RENT

- **Lease or Rent only for Banks or** Super Markets G+2 Each Floor 1955 Sft Beside Triveni School,Hydershakote main Road. Ph: 9030444646, 9059143134 [H-797600]

PLOT FOR SALE

- కుంట్లూరు, ZP రోడ్‌కి 4వ బిట్టు, 150 గజాలు, క్లియర్ టైటిల్ ఈస్ట్, నార్త్ కార్నర్ ప్లాట్ అమ్మకం, రేట్ 19,500, డైరెక్ట్ ఓనర్, నో కమీషన్. ఫోన్ : 8885120018. [H-781430]
- స్పెషల్ ఆఫర్ ముంబై హైవే ఫేసింగ్ @ సదాశివపేట, బెంగుళూరు హైవే, @ కొత్తూరు, షాద్‌నగర్, DTCP అప్రూవ్డ్, హౌసింగ్ ప్లాట్లు విత్ L.P. No. స్పా॥రి॥ రెడీ టూ కన్‌స్ట్రక్షన్. ఫోన్ : 9966752929 [H-793436]
- బెంగుళూరు హైవే, షాద్ నగర్ @ రాజాపూర్ ప్రైమ్ లోకేషన్‌లో 124 ఎకరాల మెగా ఫాం ల్యాండ్ & ప్రకృతి వైద్యశాల అతితక్కువ ధరలో బైబ్యాక్ ఆఫర్ కలదు. ఫోన్ : 8121400661. [HA-10907]
- బెంగుళూర్ హైవే, షాద్‌నగర్ టౌన్ కి దగ్గర్లో కమ్మదనం విలేజ్ లో DTCP అప్రూవ్ రెడీ ఫర్ కన్‌స్ట్రక్షన్ తో 147 గ॥ ఓపెన్ ప్లాట్స్, క్లియర్ టైటిల్, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్ సౌకర్యం, ఫ్రీ సైట్ విజిట్. ఫోన్: 9000378124 [H-780806]
- బెంగుళూరు హైవే @ రాజాపూర్ దగ్గర ప్రైమ్ లోకేషన్ నందు 124 ఎకరాల మెగా ఫ్రూట్స్ ఫాంల్యాండ్ అందమైన వెంచర్‌లో 2 మరియు 5 గుంటల ప్లాట్లు కలవు. బైబ్యాక్ ఆఫర్ కలదు. సంప్ర॥ 96666 95886 [G-3083]
- 120 Sq.Yds ప్లాట్లలో 640 Sft తో 14 పండ్ల మొక్కలు కలిగిన ఫామ్ హౌజ్, ఫర్నీచర్ అమ్మబడును. బుక్ చేసుకున్నవారికి 1 Lakh worth గోల్డ్ ఫ్రీ. సెల్: 9390111828. [WA-6972]
- బెంగుళూరు హైవే బూర్గుల, సంగం, రాయికోల మరియు సదాశివపేట్, యాదగిరిగుట్ట, తూప్రాన్ ఏరియాలలో DTCP లేఅవుట్ ప్లాట్లు అమ్మబడును రేటు చ॥గ॥ 8వేలు-25 వేలు. ఫోన్: 8143225006 [H-793434]
- ప్రతి ప్లాట్‌కి 5గ్రా॥ గోల్డ్ ఆఫర్ కొద్దిరోజులే, DTCP అప్రూవ్డ్ లేఅవుట్ గే॥క॥ సాగర్ హైవే, ఫార్మాసిటీ దగ్గర చ॥గ॥ 7999/- స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 7416428913. [HA-2796]
- VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : 99668 71039 [B-41]
- విహారి న్యూసిటీ శ్రీశైలం హైవే కడ్తాల్ నియర్ ఫార్మాసిటీ RRR తలకొండపల్లి దగ్గర DTCP అప్రూవ్డ్ ప్లాట్లు గ॥ రూ. 8459/- మరియు EMI సౌకర్యం. కలదు. ఫోన్ : 9985469896 [H-796794]
- **Manneguda 167 Yds W/F, LRS, Gated** Community 150 Mtrs from Sagar Highway Arundhati Nagar, Opp: RTA Office, Near TCS TAS, Cont: 7981258399. [H-781633]
- **Tirumalagiri, Durga Vihar Colony:** East Facing, 225 Sq. Yards Semi Commercial / Residential Plot for Sale. 2.20Cr. Negotiable. Ph : 9121303899. [H-792892]
- **Plot for sale.180 sq.yds Plot @ 9,000/- . Opp: J&J, P&G, Panjerla, Kothur. Negotiable Contact Owner 7075372766.** [HA-11225]
- **Yamnampet, Gatkesar, 420 sq.yard plot, behine Sreenidhi Institute of Sci & Tec. 19500 / Sq. yard. Negotiable. Contact : 9676928599 / 9849100419** [HA-11226]
- **Plot for Sale in Gundla Pochampally, Kompally Measuring 300 Square Yards East and Park Facing. Only Serious Buyers. Ph : 6300694936** [HA-93606]
- **225Sq Yards Plot In Grand Ville Gated Community Near AIIMS Bibinagar Contact: 9666640405** [H-797492]
- **Prime Property Open Residential Plot East Facing measuring 495Sq.Yds in EC Nagar, Cherlapally, Ph: 8639547482** [HA-02010]

VILLAS FOR SALE

- **New-age design premium villas for sale in Raviryala for just Rs.1.80 Crores. Contact: +91 7353585358 Sark Projects** [HA-93587]

Services

ASTROLOGY

- గురు సమీర్జి వ్యాపార నష్టం, ఆర్థిక ఇబ్బందులు, సంతానం, విదేశీయానం, ప్రేమ వివాహం, విద్య, రాజకీయం, పెళ్ళి కాకపోవడం మొ॥ సమస్యలకై సంప్ర: 9849571233. [HA-2580]

BUSINESS SERVICE



- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును **Ph: 9100329739** [H-797533]

BUSINESS OFFER

- స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్ : 9000543747 [HA-11202]
- బాలక్రిష్ణ జ్యూవెల్లర్స్ బంగారం వస్తువులు ఆర్డర్‌పై చేయబడును. బంగారం పై అప్పు ఇప్పించబడును. షరతులు వర్తిస్తాయి. క్రెడిట్‌కార్డ్ స్వైప్ చేయబడును. Ph: 9704517420 [H-780861]
- బ్రాయిలర్ కోళ్ళు & నాటు కోళ్ళ పెంపకం మరియు వాటి ఉత్పత్తి (Production) మెషినరీ విభాగంలో 1 లక్ష నుండి ఆపైన పెట్టుబడులు కావలెను. ఫోన్ : 9441015276 [HA-14654]
- **Wanted Investor for a Chain of Restaurants Good Returns Guaranteed. Contact: 6309824365** [HA-14649]


INSURANCE

- కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-11208]

INTERIORS

- **Lavish Interiors - Since 2010. We Done** Excellent Interiors Living, Dining, Bedroom Cupboards, Modular Kitchen Etc., with Experienced Workers Ph:8143959797. [H-797635]
- **RZ Construction All Flat Interiors Exteriors Work Carpenter Sofa Doors Polish Pop Waterproof all Home Work. Ph : 9949360297** [H-780909]

PERSONAL CARE



CHANGE OF NAME

- **My son SHRIKAR SAI JITTA S/o** Jitta Mallikharjuna Rao, Supraja Mendu, age 12 , shall henceforth be known as Shrikar Sai Menon S/o Vikas Menon, Supraja Mendu due to adoption. [H-780863]
- **I, Raisa Begum W/o Askar** Mohammed, R/o. H.No. 8-7-126, Near Badar Masjid, Old Bowen pally, Secunderabad - 500011, T.S. Have changed my name from Rayeesa Begum to Raisa Begum for all records purposes. [HA-93644]
- **I, Priya Ashok Rao Dhawale W/o Swapnil Nipunge R/o 4-7-19/146, 3rd Floor, Raghavendra Nagar, Nacharam, Uppal, K V Ranga Reddy, Telangana-500076 Have changed my name to Priya Nipunge W/o Swapnil Nipunge** [UA-32578]

OLD AGE HOME

- మిన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467086/6281127224. [H-781632]

TOURS & TRAVELS



- షిరిడీ, ఐదు జ్యోతిర్లింగాలు, కొల్హాపూర్+21 క్షేత్రముల మహారాష్ట్ర యాత్ర 8 రోజులు June 14న, రామేశ్వరం+30 క్షేత్రాలు 10 రోజులు June 22న, పూరిజగన్నాథ్ + 14 క్షేత్రాలు 5 రోజులు July 4న, గోవా+ కర్ణాటక 20 క్షేత్రాలు 10 రోజులు July 13న లక్ష్మీటూర్స్. ఫోన్ : 9866246466. [HA-11203]

Wanted

- LIC లో ఫుల్ టైం/ పార్ట్ టైం ఏజెంట్స్ కావలెను. నెలకు 50,000 కంటే ఎక్కువ సంపాదించండి. కనీస విద్యార్హత 10th పాస్ & 18 సం॥లు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, రిటైర్డైనవాళ్లు, ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థులకు చక్కటి అవకాశం, వివరాలకు సంప్ర: 8919135109. [H-792891]
- టిఫిన్ సెంటర్‌లో పనిచేయుటకు స్టాల్ బాయ్స్, టీ మాస్టర్ కావలెను. ఇక్కడే ఉండి చేసుకునే వారికి జీతం+ భోజనం వసతి కలదు. ఫోన్: 9652134626, 9666934949 [H-792890]
- స్కూల్ బస్ నడుపుటకు హెవీ లైసెన్స్ గల డ్రైవరు మరియు ఆయా కావలెను, గది ఇవ్వబడును. జీతం: 17000 + 9000. క్లీక్ కం టైపిస్టు. జీతం: 17000/- దినోట్‌బుక్ స్కూల్, పిల్లరు నం. 179, అత్తాపూర్, హైదరాబాద్. ఫోన్: 7207888177 [HA-8914]
- ఒక రెప్యూటెడ్ హౌస్ కీపింగ్ సెక్యూరిటీ సర్వీసెస్ కొరకు మార్కెటింగ్ మేనేజర్ కావలెను. పార్ట్‌టైం/ ఫుల్‌టైం. సంప్ర: 6281854047 [H-781630]
- అనుభవంగల లేడీ డాక్టర్ MBBS, గైనకాలజిస్ట్ & ఫీమేల్ ల్యాబ్ టెక్నిషియన్స్ కావలెను. సంప్ర. డాక్టర్స్ డైగ్నొస్టిక్ సెంటర్, అల్విన్ కాలనీ, కూకట్‌పల్లి. Hyd. ఫోన్: 7893812348 [H-797548]
- సిట్టింగ్ జాబ్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, వీడియో ఎడిటింగ్, కలెక్షన్, మార్కెటింగ్ స్టాఫ్, డ్రైవర్లు, హెల్పర్లు, సూ పైజర్స్, ఆయాలు, వర్కర్లు జీ: 10-20K+ ఫ్రీ హాస్టల్@9505261777 (ఫీజు లేదు) [H-797645]
- బంజారాహిల్స్‌లో సీనియర్ మహిళలకు 24గంటల సేవచేయుటకు మహిళా కేర్ టేకర్ కావలెను. వయస్సు 30-40సం॥ మధ్య ఉండాలి. సంప్ర.: 9849509216. [H-781220]
- కిరాణా షాపులో ప్యాకింగ్ & బిల్లింగ్ చేయుటకు M/F కావలెను మరియు ట్రాలీ ఆటో డ్రైవర్ (3 వీలర్) నడుపుటకు కావలెను. Sal.:10-20K, రూం+ఫుడ్, కూకట్‌పల్లి. ఫోన్ : 8106060785 [HA-93370]
- కుకట్‌పల్లిలో **Store Sales Man &** హౌస్ కీపింగ్ జెన్స్ కావలెను. ఏరియాల వారీగా **Hyd** లో జీతం: **13000 to 15K** ఫోన్ నం: **9642279111** [H-781327]
- సికింద్రాబాద్ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు ఫ్రెషర్స్/Exp. (M/F) మార్కెటింగ్ ఆఫీసర్స్ కావలెను. (నెలకు ఆదాయం 1 లక్ష పైన సంపాదించుకోవచ్చు) సంప్ర: 9866645031. [H-797694]
- హైదరాబాద్‌లో ఇంటిపని, వంటపని మరియు పిల్లలను చూసుకొనుటకు 45 సం॥లోపు ఆడ పనివాళ్ళు కావలెను. జీతం: 15,000/-, భోజన వసతి కల్పించబడును. ఫోన్: 9063005675. [HA-14645]
- ఉప్పల్, హయత్ నగర్, కొండాపూర్, గచ్చిబౌలిలో పని చేయుటకు యంగ్ & డైనమిక్, డోర్ to డోర్ మా. ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ. 12K-60K, Qly.: 10th, Degree, uPVC డోర్స్&విండోస్ కంపెనీ. ఫోన్:8555872234, 8886433309 [H-781693]
- **40-60y వారికి మాత్రమే R/E రంగంలో ప్రథమ** స్థానంలో గల సంస్థలో Associates, Managers కావలెను. నెలకు 1-2 Lakhs సంపాదన, G.V.Reddy. Ph: 9491337309/ 9849945102 [H-797642]
- వానర్‌రామ్ గూడ నందు పనిచేయుటకు అనుభవం మరియు హిందీ వచ్చిన కారు డ్రైవర్లు కావలెను. జీతం + ESI+PF+ బోనస్+గ్రాట్యూటీ కలదు. @ మిడ్ వెస్ట్ గ్రానైట్ ప్రై॥ లి॥. Ph: 8121006637 [HA-237]
- ది ఇన్‌స్టాలర్స్ కంపెనీ హైదరాబాద్ లో పనిచేయుటకు కార్పెంటర్స్ & హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. ఫోన్ : 9912994629 [HA-29572]
- **HYD** లో ప్రముఖ కార్పొరేట్ కం॥కి అనుభవంగల Team Leaders, Field Executives & లేడీ టెలి కాలర్స్ కావలెను. లక్షాధికారి కావడానికి ఇదే మంచి అవకాశం. ఫోన్: 8309624484 [H-797498]
- **DOMINOS** కంపెనీలో గచ్చిబౌలి, గౌలిదొడ్డి, విప్రో సర్కిల్ ఏరియాలలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. ఫుల్‌టైం 9గం॥/ పార్ట్ టైం 4 గం॥. 2వీలర్ మరియు పెట్రోల్ కంపెనీ కల్పించబడును. ఫోన్ : 8978186619, 9949214288, 9963713359. [HA-3239]
- ఉప్పల్ పరిసరాల నుంచి మా ఫార్మాకి అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, ప్యాకింగ్ గర్ల్స్, హెల్పర్స్, బాయ్స్ కావలెను. ఫోన్ : 9515906315. [H-781696]
- యువతీ యువకులకు అద్భుత అవకాశం. ప్రముఖ కార్పొరేట్ కం॥లో వర్క్ చే॥ లేడీ రిసెప్షనిస్ట్+టెలికాలర్స్, (M) ఫీల్డ్ ఆఫీసర్స్ కా॥ నో టార్గెట్, ఫిక్స్‌డ్ శాలరీ, Age: 18-35Yrs. Qly: 10th-Degree. ఫోన్ :9618831719 [H-780807]